ప్రజాశక్తి
గురువారం 14 మార్చి 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

- ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ సూచనలను పాటించి.. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్నివిధాలా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డితో కలిసి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఆర్‌ఓలు, డిఎస్‌పిలు, ఏఆర్‌ఓలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, ఈడిటిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉండటంతో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో టీమ్ వర్క్‌గా ఎన్నికల విధులను నిర్వర్తించాల్సిన అవసరం వుందన్నారు. నియోజకవర్గ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్‌ఓలను ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ నుండి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారీ విధులపై చెక్‌లిస్ట్‌తో పాటు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, అందుకనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, ఆర్‌ఓలను ఆదేశించారు. ఆర్‌ఓలు సంబంధిత పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఐటీ ▶ 2లో

బిజెపితో చెలిమి..
కూటమి బహిరంగంగా..వైసిపి తెరచాటుగా..



- ఎన్నికల సంఘం సహకారం కోసమేనన్న చర్చ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రానికి అన్ని రకాలుగా అన్యాయం చేసిందని ఆరోపిస్తూనే ఎన్నికలు వచ్చేసరికి తెలుగుదేశం, వైసిపి రెండూ బిజెపితో ఏదో తరహాలో చెలిమి కొనసాగిస్తున్నాయి. తాజాగా తెలుగుదేశం, జనసేన కలిసి బిజెపితో బహిరంగంగానే పొత్తు పెట్టుకున్నాయి. ఢిల్లీ వెళ్లి ఒప్పందాలు చేసుకున్నారు. మరో వైపు వైసిపి ఐదేళ్లుగా బిజెపికి కేంద్రంలో అన్నిరకాలుగా అండదండగా నిలిచింది. ఏ విషయంలోనూ విమర్శలు చేయలేదు. ఎంపీలు అందరూ కేంద్రానికి సహకరించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడూ ఇదే జరుగుతోంది. ఎన్నికల తర్వాత ఎన్‌డిఎలో కొనసాగేందుకే వైసిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బిజెపి వల్ల జిల్లాకు ఏమైనా వచ్చిందా? అంటే ఏమీ లేదు. కేంద్ర విద్యాసంస్థలు ఎండమావులుగానే ఉన్నాయి. వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలని గత అసెంబ్లీ చేసిన తీర్మానం బుట్టదాఖలైంది. యుపిఎ హయాంలో మంజూరు చేసిన కనిగిరి సెజ్‌ను పక్కనపెట్టేశారు. దొనకొండ పారిశ్రామిక వాడకూ చేయూత లేదు. త్రిపుల్ ఐటీ కాలేజీ కేటాయించినా దానికి ఇంతవరకూ శాశ్వత భవనాలు లేవు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను అద్దెకు తీసుకొని నడుపుతున్నారు. అక్కడ విద్యార్థులు ఎలా ఇబ్బందులు పడుతున్నారో చెప్పాల్సిన పనిలేదు. ఒంగోలు సమీపంలోని త్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో సుమారు 75 మంది విద్యార్థులను ఎలుకలు కొరికాయి. అక్కడ అలాంటి పరిస్థితి ఉంది. పదేళ్ల నుంచీ త్రిపుల్‌ఐటీ కాలేజీ కట్టలేక పోయారు. గత ప్రభుత్వ హయాంలో పామూరు వద్ద శిలాఫలకం వేయగా ప్రభుత్వం మారాక దాన్ని నిలిపేశారు. రాష్ట్ర విభజన సమయంలో జిల్లాకు వచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలుకాలేదు. అందుకు కేంద్రం నుంచి ఎటువంటి సహకారం అందలేదన్నది వాస్తవం. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాకు తీవ్రంగా అన్యాయం చేసిన బిజెపితో రెండు పార్టీలు సహకారం కోసం తహతహలాడుతున్నాయి. కారణం ఎన్నికల్లో పోటీ చేయాలంటే కేంద్రం సహకారం కావాలని ఆ పార్టీలు భావిస్తున్నాయి. కేంద్రం సహకరిస్తేనే ఎన్నికల కమిషన్ నుంచి సహకారం అందుతుందని చర్చ జరుగుతోంది. అప్పుడే ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తామనే భావనలో పార్టీలున్నాయి. దీని వల్ల ఎన్నికల కమిషన్ స్వతంత్రతకు భంగం కలుగుతోంది. ఎన్నికల కమిషన్ విధులపైనా చర్చ సాగుతోంది. పాలకులు చెప్పినట్లు వినేలా ఉంటే ఎన్నికలు సజావుగా ఎలా సాగుతాయనే ఆలోచన కూడా లేదు. అధికారంలో ఎవరుంటే వారి మాట వినడం ఆనవాయితీగా మారిందనే విమర్శలున్నాయి. గత ఎన్నికల్లో తెలుగుదేశం ఆఖరు ఘట్టంలో బిజెపికి వ్యతిరేకంగా ▶ 2లో

16న టిడిపిలో చేరనున్న మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి ఈనెల 16న తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. ఇటీవల మాగుంట శ్రీనివాసులు రెడ్డి వైసిపికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 16న సాయంత్రం 4 గంటలకు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఉండవల్లిలోని ఆయన నివాసంలో పార్టీలో చేరనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.



మాగుంట రాఘవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి (ఫైల్)



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన టిడిపి ఉమ్మడి జిల్లా నేతలు

బహిరంగ సభ కోసం భూమి పూజ

- పాల్గొన్న టిడిపి జిల్లా నేతలు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఈ నెల 17నలో జరిగే టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి సభకు బుధవారం టిడిపి నేతలు భూమిపూజ చేశారు. వచ్చే నెలలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మూడు పార్టీ మధ్య పొత్తులు కుదిరాక జరుగుతున్న మొదటి సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభలో పాల్గొననున్నారు. బహిరంగ సభను ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న బొప్పూడి వద్ద నిర్వహించనున్నారు. సభా ఏర్పాట్లలో భాగంగా బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బాచిన చెంచుగరటయ్య, ఎంఎం కొండయ్య పాల్గొన్నారు.

మార్కాపురం చైర్మన్ పీఠముడి వీడేదెప్పుడో.?

- అధిష్టానం ఆదేశాలతో ఎన్నికలయ్యే దాకా ఆగాల్సిందే.!

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ పీఠం వివాదం ఇప్పట్లో తేలేలా లేదు. చైర్మన్ పదవిని పంచుకొనే విషయంలో వచ్చిన వివాదం ఆ పార్టీ అధిష్టానం వరకు వెళ్లింది. దీంతో అధిష్టానం ఈ విషయాన్ని ఎన్నికల తర్వాత తేలుద్దామనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

గత స్థానికసంస్థల ఎన్నికల్లో వైసిపి నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీ పడ్డారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ఎన్నికలు కావడంతో ప్రజలు అధికార పార్టీకి అనుకూలంగా గెలిపిస్తారని పోటీగా నిలిచే అభ్యర్థులు పెరిగారు. పదవులు మాత్రం పరిమితంగా ఉన్నందున అప్పట్లో పోటీపడిన అభ్యర్థులకు ఐదేళ్ల పదవీ కాలాన్ని సగం–సగం లెక్కన పంపకాలు చేసుకోవడం జరిగింది. ఆ బుజ్జగింపు కోవలో మార్కా'పుర' చైర్మన్



డాక్టర్ కనకదుర్గ (ఫైల్) లక్ష్మీదేవి (ఫైల్)

పీఠంతో పాటు మార్కాపురం ఎంపిపి పీఠం కూడా పంపకాలు చేసుకునేలా అప్పట్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక సంస్థల పదవీ కాలం సగం పూర్తి కావడంతో సగం–సగం పంపకాలతో ఒప్పందాలు కుదుర్చుకున్న వారంతా ఇప్పుడు పోటీ పడుతున్నారు. ఎన్నికల వేళ కావడంతో వైసిపి కూడా ఆచితూచి అడుగు వేస్తోంది. పీఠంపై నుంచి ఎవరిని దించినా... కూర్చోబెట్టినా లాభ నష్టాలు బేరీజు వేస్తున్నారు. ఈ క్రమంలో మార్కాపురం ఎంపిపి పదవిలో మొన్నటివరకు కొనసాగిన పోరెడ్డి అరుణచెంచిరెడ్డిని ఇటీవలే దింపగలిగారు. ఆ పీఠంపై తిప్పాయపాలెం ఎంపిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బండి లక్ష్మిదేవి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి స్థానంలో ఎంపిపిగా బండి లక్ష్మిదేవిని కూర్చొబెట్టారు. ఎంపిపి అరుణచెంచిరెడ్డిని ఆ పదవిలో నుంచి తప్పించేందుకు వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబుకు తల ప్రాణం తోకకు వచ్చినంత పనైంది. ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి కూడా అన్నా వెంకటరాంబాబుకు అనుకూలం కావడంతో వచ్చే ఎన్నికల్లో రాంబాబు విజయం కోసం పదవీ త్యాగం చేయక తప్పలేదు. దీంతో మార్కాపురం మండలంలో వైసిపిలో గ్రూపులు పోయి... ఐక్యతతో ఎన్నికల పనిలో నిమగ్నమయ్యారు.

తాజాగా మార్కా'పుర' చైర్మన్ 'పీఠ'ముడిపై చర్చ జరుగుతోంది. గత మున్సిపల్ ఎన్నికల్లో ఈ పదవిపై చిర్లంచెర్ల ▶ 2లో



తనిఖీలు చేపట్టేందుకు గ్రానైట్ పరిశ్రమల వద్దకు వచ్చిన అధికారులు

కొనసాగిన విజిలెన్స్ తనిఖీలు

- గ్రానైట్ పరిశ్రమల గేట్లకు తాళాలు..
- ఫొటోలు తీసుకొని వెనుదిరిగిన అధికారులు

3లో

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి)

అప్లికేషన్లపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. సీవిజిల్, ఈఎస్ఎంఎస్ సిస్టం, ఇతర అన్ని రకాల అప్లికేషన్లపై అవగాహన ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అంశానికి సంబంధించి జిల్లా స్థాయి లో ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత, జడ్పీ సిఇఒ బి.జాలి రెడ్డి, నియోజక వర్గాల ఆర్ఒలు, ఈఆర్ఒలు, అయా నియోజక వర్గాల డిఎస్పిలు, సిఐలు వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. నెం: 184/2022

గుంటూరు రమాదేవి .... పిటీషనర్

వర్సెస్

గుంటూరు శశాదేవ వారి ...... రెస్పాండెంట్

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్ గుంటూరు శశాదేవ చారి, తండ్రి: గురుబ్రహ్మాచారి, నివాసం: ముటుకుల గ్రామం, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

అను వారికి నోటీసులు అమలు కొరకు తేదీ: 08-04-2024 వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారి పరోక్షమందు తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

బి.కాశయ్య,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9912726289.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ జడ్జి వారి కోర్టులో

E. P NO 26/2022

IN

O. S NO 2002/2011 (On the file of Hon ble VIII Addl. Senior Civil judges court, Rangareddy District,Telangana)

గున్నేరి దామోదర రెడ్డి, గున్నేరి విమల.... DHRS

వర్సెస్

వరెం విజయ శ్రీనివాస్ .... JDR

ప్రకటన

To

JDR.

వరెం విజయ శ్రీనివాస్ తండ్రి హనుమంతరావు

సాయి బాలాజీ టిఫిన్ అండ్ మీల్స్, ఫ్లాట్ నెంబర్:1, 10-313/D/M, బాపూజీ నగర్,

Opp : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్, పాత బోవెన్ పల్లి, సికింద్రాబాద్,

ప్రస్తుతం నివాసం: వెలమవారిపాలెం గ్రామం, బల్లికురువ మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు అమలు పిటిషన్లో మీకు సీపీసీ ఆర్డర్ 21రూల్22 ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు దురుద్దేశ్య పూర్వక ముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై అమలు పిటిషన్ లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీచేసి మీహాజరు నిమిత్తం ఈ పిటిషన్ ను **తేది:28-03-2024నకు వాయిదావేశారు.** కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10.30 ని.కు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని వకీల్ ద్వారా గాని హాజరై పైపిటిషన్లో మీఆక్షేపణలను తెలియ జేయవలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి, బి.ఎస్సి బి.ఎల్,
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాది

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పర్చూరు

OS No : 137/2023

Between:-

బోళ్ల వెంకటరెడ్డి ...... వాది

V/s

ఎనికపల్లి రామకోటేశ్వరరావు

S/o కోటయ్య R/o నూతలపాడు శివారు , కుర్నెపాలెం ,పర్చూరు మండలం,

బాపట్ల జిల్లా .... ప్రతివాది

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.19-03-2024 ఉదయం గం. 10:30ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదురు హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షమును సందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ : 19-03-2024

ఇట్లు

వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు.

'కూటమి' బహిరంగంగా..

వైసిపి తెరచాటుగా..

(మొదటిపేజీ తరువాయి)

మారింది. కాంగ్రెసును భుజాన ఎత్తుకుంది. దీంతో వైసిపికి ఎన్నికల కమిషన్ నుంచి సహకారం అందిందనే విమర్శలు వచ్చాయి. జిల్లా ఎస్పీని ఎన్నికల ప్రచార సమయంలో హఠాత్తుగా బదిలీ చేయించగలిగారు. అనేక మంది అధికారులను తమకు అనుకూలంగా పనిచేసేలా చేసుకున్నారనే విమర్శలున్నాయి. ఇప్పుడూ ఎన్నికల కమిషన్ కోసమే బిజెపితో తెలుగుదేశం బహిరంగంగా పొత్తుపెట్టుకుందనే ఆరోపణలున్నాయి. వైసిపి తెరచాటున ఒప్పందాలు చేసుకుందనే చర్చ కూడా నడుస్తోంది. ఇప్పటికీ బిజెపిని విమర్శించే స్థితిలో సిఎం జగన్ లేరు. సిద్ధం సభ రోజుకు తెలుగుదేశం-బిజెపి పొత్తు ఖరారైంది. పొత్తులపై మాట్లాడిన జగన్ బిజెపిని మాత్రం విమర్శించే సాహసం చేయలేకపోయారు. ఎన్నికల సంఘం సహకారం కోసమే ఇప్పుడు పొత్తులు పెట్టుకుం టున్నాయనే చర్చ సాగుతోంది. సొంతంగా బలం లేని బిజెపి ప్రాంతీయ పార్టీలతో పొత్తు వల్ల కొన్ని సీట్లయినా గెలుస్తామనే ధీమాలోకి వెళ్లింది. పొత్తుల ప్రభావంపై పార్టీల్లో ఉత్కంఠ చర్చలు సాగుతున్నాయి.

'పీఠ'ముడి వీడేదెప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

బాలమురళీక్రిష్ణ, డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పోటీ పడ్డారు. ఎన్నికల్లో వ్యయం కూడా వారిద్దరే భరించారు. అప్పట్లో ఇద్దరికీ చెరి సగం సరేనా అంటూ అప్పటి పంచాయితీ పెద్దగా ఉన్న మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి వ్యవహరించారు. ముందుగా అవకాశాన్ని చిర్రంచెర్ల బాలమురళీక్రిష్ణకు కల్పించారు. ప్రస్తుత 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల అనంతరం చైర్మన్ పదవి నుంచి చిర్రంచెర్ల బాలమురళీక్రిష్ణ దిగాలని ఒప్పందం కుదిరింది. ఇదే ఒప్పందాన్ని ఆ పదవిని ఆశించిన డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఎన్నికల వేళ గట్టిగా పట్టుబట్టారు. పంచాయితీ ప్రస్తుత వైసిపి సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు వద్దకు వచ్చింది. చిర్రంచెర్లతో పాటు డాక్టర్ కనకదుర్గను పిలిచి మాట్లాడారు. చిర్రంచెర్ల ఆ పదవిని వదులుకునేందుకు సిద్ధంగా లేనట్లు తెలిసింది. రోజులు గడిచినా పంచాయితీ మాత్రం తెగలేదు. ఇటీవలే డాక్టర్ కనకదుర్గ ఇక్కడ పంచాయితీ తెగట్లేదని తాడేపల్లిలోని సిఎం జగన్ వద్దకు తీసుకెళ్లింది. వైసిపి కోసం కష్టపడినా తనకు అన్యాయం జరుగుతోందని డాక్టర్ ఆవేదన వెలుబుచ్చినట్లు తెలిసింది. సిఎం జగన్ మాత్రం ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి విజయం కోసం పనిచేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఎన్నికల అనంతరం మీకు న్యాయం చేస్తామని గట్టి హామీ ఇచ్చినట్లు సమాచారం. డాక్టర్ కనకదుర్గకు ఎన్నికల అనంతరం న్యాయం జరుగుతుందో, లేదో చూడాలి మరి...!

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం, శ్రీశైలం, నంద్యాల జిల్లా

టెండరు ప్రకటన

e-Procurement -cum-Sealed Tender

Rc.No. H4/1329/2024, dated: 23.02.2024.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానము గోసంరక్షణ శాలకు అవసరమైన 1)."తాజా సూపర్ నేపియర్" రకము పచ్చిమేతను ప్రతి రోజు 10 టన్నుల చొప్పున తేది: 01.06.2024 నుండి తేది: 31.05.2026 వరకు "02" (రెండు) సంవత్సరముల కాలమునకు సప్లై చేయుటకు e-procurement - cum - Sealed టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండరు షెడ్యూలు ఫారం ఖరీదు రూ. 3000/-లు, ధరావత్తు సొమ్ము రూ.3,00,000/-లు పచ్చిగడ్డి టెండరు షెడ్యూలు ఫారం మరియు టెండరు ధరావత్తు సొమ్ము చెల్లించవలయును. సీల్డ్ టెండరు షెడ్యూలు ఫారం ఇచ్చు తేది: 25.03.2024 నుండి 28.03.2024 వరకు. సీల్డ్ టెండరు షెడ్యూలు ఫారం వేయు తేది: 29.03.2024 సమయం 12-00 pm నుండి 4-00 pm వరకు, సీల్డ్ టెండరు బాక్సును తెరచు తేది: 29.03.2024 సమయం 5:00 pm గంటలకు సీల్డ్ టెండరు షెడ్యూలు ఫారం ఖరీదు మరియు టెండరు ధరావత్తు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం వారి పేరున డి.డి రూపములో చెల్లించవలెను. ఇతర వివరములకు ఫోన్ నెం.9966374131, 9052698686 లకు సంప్రదించగలరు.

సం/- డి.పెద్దిరాజు,
కార్యనిర్వహణాధికారి

శ్రీయుత 3rd అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులోఒంగోలు.

OS No : 370/2022

పురిణికోటేశ్వరరావు ... ప్లైంటిఫ్

వర్సెస్

పురిణి రామకృష్ణారెడ్డి .... డిఫెండెంట్

To

పురిణి రామకృష్ణారెడ్డి, తండ్రి రాఘవరెడ్డి

నివాసం కొత్తపట్నం గ్రామం ఈతముక్కల రోడ్డు కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

పై తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబర్ దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీకోర్టువారు నీ యొక్క హాజరు నిమిత్తం తేది:01-04-2024కి వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం గం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
సి.వి.రామిరెడ్డి
టి.శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.73/2023

ఓ.యస్.నెం.153/2017

మధ్యలో :

ఆళ్ళ నాగేశ్వరరావు ...డి.హెచ్.ఆర్

మరియు

ఆళ్ళ లక్ష్మీనారాయణ (Died), వగైరాలు...జె.డి.ఆర్స్

టు :-

2nd J.D.R :-

ఆళ్ళ రత్నకుమారి పురఫ్ రత్తమ్మ,

భర్త (లేటు) లక్ష్మీనారాయణ,

నివాసం - డోరు నెం.32-54-138,

సాయి అరుణాచలం అపార్ట్మెంట్,

రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ, ఒంగోలు,

ప్రకాశం జిల్లా.

5th J.D.R :-

ఆళ్ళ అమర క్రిష్ణ తండ్రి (లేటు) లక్ష్మీనారాయణ,

నివాసం - డోరు నెం.32-54-138, సాయి అరుణాచలం అపార్ట్మెంట్,

రోడ్డు నెం.3, యన్.జి.ఓ.కాలనీ, ఒంగోలు,

ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇ.పి.లో జె.డి.ఆర్స్ 2 మరియు 5 అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా U/Order 21, Rule 22 నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు రూలు 22 నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 28-03-2024న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 28-03-2024.

ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
డి.హెచ్.ఆర్స్ తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజ శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.P.NO.26/2023

కొమ్ముల లాజరు ... పిటీషనరు

V/s

కొమ్ముల రోజమ్మ ... రెస్పాండెంట్

టు

కొమ్ముల రోజమ్మ,

భర్త లాజరు, తండ్రి మొండితోక దేవ సహాయం,

శాశ్వత నివాసం బండ్లమూడి గ్రామం,

చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

ప్రస్తుత నివాసం ఐడియల్ హై స్కూల్ వెనుక,

బ్యాంకు కాలనీ, హనుమకొండ సిటీ,

తెలంగాణ రాష్ట్రం. అను వారికి

పై నెంబరు పిటిషను లో పరిహారం నిమిత్తం పిటిషనరు, నీ మీద పిటిషన్ దాఖలు చేసినందున నీ హాజరు నిమిత్తం పైకోర్టు వారు నీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తే :02-04-2024 ది అయి ఉన్నది. కావున పైతేదీన ఉదయం గం : 10.30 ని.లకు నీవు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచోని పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడ మైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 02-04-2024

పొదిలి,

తేది : 13.03.2024

ఇట్లు
యం.వి.రమణ కిషోర్,
బి.కామ్.ఎల్.ఎల్.బి,
అడ్వకేట్, పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9948139224

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెంబరు : 4/2023

ఓ. యస్. నెంబరు : 152/2016

పేరం కొండారెడ్డి ...డి.హెచ్.ఆర్/వాది

వర్సెస్

యిడమ కంటి రమాదేవి .... జె.డి.ఆర్/ప్రతివాది

టు

యిడమకంటి రమాదేవి భర్త కృష్ణారెడ్డి

వయసు 37 సం.లు,

రెసిడెంట్స్ ఆఫ్ పసుపుగల్లు గ్రామం,

ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

ఆర్డర్ 21 రూల్ 22

పై నెంబరు పిటిషన్ లోని జె.డి.ఆర్కు నోటీసు జారీ నిమిత్తం కొన్ని పర్యాయములు బత్తాలు దాఖలు చేయగా ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు జారి నిమిత్తం జెడీఆర్ తన అడ్రస్ లో లేదు అని కోర్టు ప్రొసెసర్ వర్స్ నోటీసును జారీ చేయుటకు వీలుపడనందున శ్రీకోర్టువారు తేదీ : 22-02-2024న నోటీసు జారీ నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా జారీ అవుటకు తేది:20-03-2024 కి వాయిదా వేసి ఉన్నారు. కనుక ఈ రోజున సదరు జెడిఆర్ పై కోర్టు వారి ఎదుట ఉదయం గం 10.30 ని లకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై విషయం తెలుసుకొనవలెను. అట్లు కానిచో మీ పరోక్ష మున వాజ్యం తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 20.03.2024

ఇట్లు
వి.దుర్గారావు,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9966713052

టెండరు ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, వెల్లటూరు

ఆర్.ఓ.సి నం:23/2024

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా వస్తువులు/మనిషి సర్వీసు కొరకు సీల్ వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది: 22-03-24వ తేదీ శుక్రవారం సాయంత్రం 03:00 గం॥ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 03:30 గం.లకు అప్పటికి హాజరైన టెండర్దారుల సమక్షమున పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును .టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖలులో ధరావత్తును చెల్లించి రసీదులను టెండర్లకు జత చేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును .మరియు షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను.

షెడ్యూల్

వ నం.	సరఫరా వివరము	ధరావత్తు సొమ్ము (ఒక్కొక్క పోస్టులకు)	కాలపరిమితి
1.	2024-25 ఆర్థిక సంవత్సరంలకు ప్రజారోగ్య విడి పరికరంలు సరఫరా చేయుట కొరకు	రు.200	1సం:
2.	2024-25 నకు PWS స్కీమ్ విడి పరికరంలు సరఫరా చేయుట కొరకు	రు.200	1సం:
3.	2024-25 సం: నకు చేతి పంపు విడి పరికరంలు సరఫరా చేయుట కొరకు	రు.200	1సం:
4.	2024-25 సం:నకు స్టేషనరీ విడి పరికరంలు సరఫరా చేయుట కొరకు	రు.200	1 సం:
5.	2024-25 సం:నకు టెండర్ స్వీపర్ పోస్టులు (06) మనుషుల సర్వీస్ కొరకు	రు.100	1 సం:
6.	2024-25 సం:నకు టెండర్ పిడబ్ల్యుఎస్ స్కీం మోటార్ ఆపరేటర్ పోస్టు-1 మనిషి సర్వీస్ కొరకు	రు.100	1సం:
7.	2024-25 సం:నకు టెండర్ హ్యాండ్ పంపు మెకానిక్ 1 మనిషి సర్వీస్ కొరకు	రు.100	1సం:
8.	2024-25 సం:నకు టెండరు ఎలక్ట్రీషియన్ పోస్టు-1 మనిషి సర్వీస్ కొరకు	రు.100	1సం::

నోట్: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను ననుసరించి మాత్రమే చెల్లింపులు జరుగును

స్థలం:: వెల్లటూరు

తేది:: 12-03-24

సం: ఏ. రామ్ కుమార్,
పంచాయతీ కార్యదర్శి,వెల్లటూరు.

విద్యుత్ ఉద్యోగుల సామూహిక సెలవు

ప్రజాశక్తి-మార్కాపురం



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

మార్కాపురం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పివి. నాగేశ్వరరావు ఏకపక్ష ధోరణితో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆరోపిస్తోంది. ఆ అధికారి తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. పద్ధతి మార్చుకోవాలని ఆదేశించినా ఇక్కడి అధికారి తీరులో మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆందోళన చేస్తోంది. బుధవారం నుంచి ఆ యూనియన్‌కు సంబంధించిన ఉద్యోగులు 127 మంది సామూహిక క్యాజువల్ సెలవుల్లోకి వెళ్లారు. రెండు రోజుల్లో స్పందించకపోతే ఆమరణ దీక్షకు సైతం వెనుకాడబోమని వారు హెచ్చరించారు. స్థానిక విద్యుత్ ఇఇ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎం.రామారావు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

'మొల్ల' విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం



శంకుస్థాపనలో ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల జయంతిని పురస్కరించుకొని శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణం లోని తర్లుపాడు రోడ్డులో ఆమె విగ్రహ ఏర్పాటుకు వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవయిత్రి రచనలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. భవిష్యత్ తరాల వారికి గుర్తుండేలా మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గొట్టం వెంకటనర్సమ్మ, వైసిపి నాయకులు షేక్ కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

హుండీ పగలగొట్టి నగదు చోరీ

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి హుండీని పగులగొట్టి అందులో నగదును అపహరించారు. ఈ ఘటన మండల పరిధిలోని వేములకోట గ్రామ సమీపంలోని పోలేరమ్మ గుడిలో బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించారు. తొలుత గుడిలోని సిసి కెమెరాలు, హార్డ్ డిస్కును చోరీ చేశారు. అనంతరం హుండీని గ్రామ శివారు ప్రాంతంలోకి తీసుకెళ్లి హుండీని పగలగొట్టారు. అందులోని నగదును తీసుకెళ్లారు. ఉదయానే గుడికి వెళ్లిన స్థానికులు గుడిలోని సామగ్రి, ఇతర వస్తువులు చిందర వందరగా పడిఉంటాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. హుండీలో సుమారు రూ.20 వేల వరకూ నగదు ఉండవచ్చునని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

క్షుద్ర పూజల కలకలం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ ఇంటి గుమ్మంలో క్షుద్ర పూజలు జరిగినట్లు బుధవారం స్థానికులు తెలిపారు. ఖాళీగా ఉన్న ఇంటి గుమ్మం వద్ద నల్లకోడి తలకాయ, పసుపు, కుంకుమ, నిమ్మకాయలు ఉండడాన్ని స్థానికులు గుర్తించి ఇంటి యజమానికి తెలిపారు. ఇది కొందరు ఆకతాయిలు చేసిన పనిగా ప్రజలు భావిస్తున్నారు. మరికొందరు కావాలనే క్షుద్ర పూజలు చేయించినట్లు చెబుతున్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

చీమకుర్తి : మండల పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. విద్యుత్ ఇఇ కట్టా వెంకటేశ్వర్లు, విద్యుత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో సిబ్బంది 39 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మీటర్ లేకుండా విద్యుత్ వినియోగించుకుంటున్న ఏడు సర్వీసులు, అదనపు లోడు వినియోగిస్తున్న 73 సర్వీసులు, మీటర్ బైపాస్ చేసి విద్యుత్ వినియోగిస్తున్న ఓ సర్వీసును గుర్తించారు. వారికి రూ.4,57,500 అపరాధరుసుం విధించారు.ఈ దాడుల్లో చీమకుర్తి డిఇఇ వెంకట కృష్ణారెడ్డి, దర్శి డిఇఇ పిచ్చయ్య, ఎఇ శ్రీనివాసరావు,దర్శి డివిజన్‌లోని ఎఇలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

గిద్దలూరు : మండల పరిధిలోని పోదలకొండపల్లె గ్రామ నాయకుడు చేరెడ్డి జయరామి రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచి ఆవుల వెంకట సుబ్బమ్మ, ఐదుగురు వార్డు మెంబర్లు, విద్యాకమిటీ చైర్మన్ అనుచరులు టిడిపిలో చేరారు. వారికి టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో చేరెడ్డి వెంకట రామిరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఆవుల రాజగోపాల్, వార్డు మెంబర్లు పందనబోయిన లక్ష్మి, పిక్కిలి రంగయ్య, దండు ఆశీర్వాదమ్మ, మోహన్ రెడ్డి, చేరెడ్డి వెంకట లక్ష్మమ్మ, యంబాడి కావేరి, ముత్యాల మల్లికార్జున, కాలువ భాస్కర్, ముత్యాల పాపయ్య, దండు రంగయ్య, ముత్యాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

కరపత్ర ప్రచారం

మద్దిపాడు : రైతులకు మద్దతుగా ఢిల్లీలో నిర్వహిస్తున్న ఉద్యమానికి మద్దతుగా మద్దిపాడులో నిర్వహించే సంఘీభావ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకుడు కనపర్తి సుబ్బారావు కోరాడు. మండల పరిధిలోని మద్దిపాడు, వెల్లంపల్లి, మల్లవరం, గుండ్లపల్లి పలు గ్రామాల్లో బుధవారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ సంఘీభావ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉబ్బా ఆదిలక్ష్మి, యలమంద, సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 580 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 553 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 27 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.231, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.229.79 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

వెల్లంపల్లిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ కుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ముసుగులో వైసిపి ప్రభుత్వం నిలువునా దోచుకుంటుందన్నారు. ఈ టిడిపి మండల అధ్యక్షుడు మండ అప్పారావు, ఎంపిటిసి అద్దెపల్లి భవాని, టిడిపి గ్రామ అధ్యక్షుడు ముప్పు సుబ్బారావు, జనసేన నాయకుడు బాల సుబ్రమణ్యం, మాజీ సర్పంచి దాట్ల వేణుగోపాల్‌రాజు, బత్తల వాసుదేవరావుపాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలులో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ శ్రీనివాస ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని జడ్‌పిటిసి వెంకట నాయుడు, టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ప్రమీలా రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి షేక్ మౌలాలి, ఎంపిటిసిలు తిరుపతి రాజు, సుభాని, మహిళలు పాల్గొన్నారు.

కృష్ణయాదవ్‌కు నివాళి

సిఎస్‌పురంరూరల్: మండల పరిధిలోని చెన్నపునాయుని పల్లి గ్రామానికి చెందిన తోడేటి కృష్ణ యాదవ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ బెంగుళూరులో ఉంటున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ఆయన్ని హత్య చేశారు. కృష్ణ యాదవ్ మతదేహానికి చెన్నపు నాయుని పల్లి గ్రామంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఎంపిపి ఎం.వెంకటేశ్వర్లు, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సచివాలయ మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, హ్యూమన్ రైట్స్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్, టిడిపి నాయకులు ఎన్‌సి. మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, గుంటిమడుగు వెంకట్రామరాజు, తదితరులు కృష్ణ యాదవ్ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.


సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి -కనిగిరి

మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్ భవనాలను వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం,జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరులో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



కనిగిరిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న దద్దాల

గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన ముండ్లపాడు -1 గ్రామ సచివాలయ భవనాన్ని మార్కాపురం ఎమ్మెల్యే, వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి కె. నాగార్జున రెడ్డి, మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బి.నోబెల్, సర్పంచి కలువ సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

ప్రజాశక్తి -మద్దిపాడు



దీక్షలను ప్రారంభిస్తున్న జయప్రద

ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ ఆయాలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజూ కొనసాగింది. బుధవారం నాటి దీక్షలను అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు జయప్రద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత, జీవో ఉన్న రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రమోషన్లు ఇవ్వకుండా అంగన్‌వాడీ ఆయాలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ ఆయాలు గోవిందమ్మ, ధనలక్ష్మి, రాజకుమారి పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడికి వైసిపి నాయకులు చేయూత నందించారు. సిఎస్‌పురం గ్రామానికి చెందిన నాగిశెట్టి శ్రీనివాసులు ఆదివారం మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభ వెళ్లి వస్తుండగా దర్శి మండలం రాజంపల్లి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయపడ్డాడు. ఒంగోలు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. శ్రీనివాసులు వైద్యానికి రూ.10 లక్షల ఖర్చు అవుతుందని, అంత ఆర్థిక స్థోమత తమకు లేదని, దాతలు ఆదుకోవాలని కోరుతూ శ్రీనివాసులు తల్లిదండ్రులు రమణయ్య, రాజమ్మ సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. స్పందించిన జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు రూ.25 వేలు, సిఎస్‌పురం ఎంపిటిసి మన్నేపల్లి పెద్దన్న రూ.10 వేలు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకల బాలు రూ.10 వేలు, వైసిపి మండల యూత్ మాజీ అధ్యక్షుడు ఎం.అబేలయ్య రూ.5 వేలు, వైసిపి నాయకుడు తోట రమేష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. దాతలు స్పందించి ఫోన్ పే, గూగుల్ పే 9010555511 ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడి తల్లిదండ్రులు కోరుతున్నారు.

జగన్ ప్రభుత్వంలో..

ప్రజా సమస్యలు గాలికి..

ప్రజాశక్తి-అద్దంకి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం అద్దంకి పట్టణంలోని క్లస్టర్-7 పరిధిలో వివిధ బూత్‌లలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని, గత నాలుగున్నరేళ్లుగా చేస్తున్న అరాచక పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నాడు అద్దంకి పట్టణంలోని ఇల్లు లేని పేదల కోసం సింగరకొండ వద్ద టిడ్కో గృహాలను 90 శాతం మేర పూర్తి చేసినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మిగిలిన 10 శాతం పూర్తి చేయకపోగా వాటిపైన జగన్ రెడ్డి అప్పు తీసుకువచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజల శాశ్వత మంచినీటి పరిష్కారమే లక్ష్యంగా నాడు రూ.82 కోట్లు మంజూరు చేయించామన్నారు. 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఓటరు జాబితా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కార్యకర్తలను కోరారు. రాబోయే 40 రోజులు కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వ వైభవం కోసం కషి చేద్దామని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురయ్యారన్నారు.



తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమైన శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సంపద సృష్టించి పేదరికం లేని సమాజం రూపొందించడమే చంద్రబాబు లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-7 పరిధిలోని క్లస్టర్, యూనిట్, సెక్షన్, బూత్ ఇన్‌ఛార్జులు, ఓటర్ పేజీ నేస్తం సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు కోనేటి శ్రీనివాసరావు, కోనేటి అనిల్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల ప్రగతి కూటమితోనే సాధ్యం

ప్రజాశక్తి-బాపట్ల

టిడిపి కూటమితోనే బీసీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని బాపట్ల పట్టణ, బాపట్ల మండల బీసీ నాయకులతో నిర్వహించారు. సంకీర్ణ ప్రభుత్వంలో బీసీలకు 50 యేళ్లకే పెన్షన్ అమలు చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ, జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ, బీసీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడాపై చిన్నారులతో ర్యాలీ

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధిలోని తోకలవానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ పి నాగరాజుకుమారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ప్రైమరీ స్కూలు పిల్లలకు పోషకాహారంలో ఎక్కువగా చిరు ధాన్యాలు ఉపయోగించాలన్నారు. సజ్జలు, రాగులు, శనగలు, కొర్రలు, అలసందలు, జొన్నలు తదితరవాటిల్లో పోషకాలు ఉండడం వలన బాలింతలకు, గర్భిణులకు చాలా ఉపయోగకరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ రాఘవేందర్, గర్భిణులు, బాలింతలు, స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

ఘనంగా పేరాల హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-చీరాల

పేరాలలోని ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ, ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

'మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్'లో బాపట్ల ఫస్ట్

ప్రజాశక్తి-బాపట్ల

మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్‌లో బాపట్ల నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బుధవారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్‌ను విజయవంతంగా నిర్వహించిన కార్యకర్తలను నరేంద్రవర్మ అభినందించారు. కార్యక్రమానికి ప్రధాన భూమిక వహించిన తాత హరిశ్చంద్ర ప్రసాద్, వేగేశన రాకేష్‌వర్మ, పల్లం సరోజిని, పరిశా గోపి, గ్లోరియానెట్, ఎర్రాకుల నాగరాజు, కాటూరి నవీన్‌ను అభినందించారు. బాపట్ల మహిళా పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని పార్లమెంటు, రాష్ట్ర స్థాయి మహిళా విభాగంలో ప్రథమ స్థానం, పరిశా గోపి రెండో స్థానం, గ్లోరియానెట్ మూడో స్థానం, ఎర్రాకుల నాగరాజు నాలుగో స్థానం, నవీన్ ఐదో స్థానంలో నిలిచారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి టిడిపిని గెలిపించాలని కోరారు.

జల జీవన్ పథకానికి మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరు గ్రామంలో 59 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన జలజీవన్ పథకానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎస్సీలకు ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం ద్వారా సంక్రమించిన 27 ఎకరాల భూములకు సంబంధించిన రుణ విముక్తి పత్రాలను లబ్ధిదారులకు మంత్రి నాగార్జున అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఎంపిపి బుడంగుంట విజయ, సొసైటీ ఛైర్పర్సన్ ఎస్ కే అల్లీసాహెబ్, మాజీ సర్పంచ్ అబ్బూరి శంకర్రావు, ఈఒఆర్‌డి జి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బి నారాయణరెడ్డి, చీమకుర్తి సొసైటీ ఛైర్పర్సన్ జీ ఓబులరెడ్డి, స్థానిక నాయకులు పాలపర్తి వెంకారెడ్డి, తేళ్ల వీరభద్రయ్య, దమ్మాల శ్రీనివాసరావు, కే సురేష్ పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నిజాంపట్నం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలోని వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను సమావేశంలో వివరిం చారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని పలు సమస్యలను ఎంపీపీకి విన్నవించుకోగా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయం ఏఓ డి రమేష్, వైస్ ఎంపీపీలు సుబ్బారావు, ఉన్నవ వెంకటేశ్వ రావు(చంటి), మండల సచివాలయాల కన్వీనర్ నాజర్‌ఖాన్, అధికారులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-కర్లపాలెం



చిరుధాన్యాల ఆవశ్యకత గురించి బాలింతలకు, గర్భిణులకు వివరిస్తున్న సూపర్‌వైజర్

కర్లపాలెం మండలం పేరలి పడమర గొల్లపాలెంలో పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. చిరు ధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాలు, ఆకు కూరల ఆవశ్యకత గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు వాడటం వలన గర్భిణులు, బాలింతలలో రక్తహీనత నివారించవచ్చునని ఆరోగ్యవంతమైన బిడ్డను సమాజానికి అందిస్తామని అన్నారు. వంటల పోటీలు అత్త -కోడళ్ల మధ్య నిర్వహించి వారిని అభినందించారు. పోషక విలువలు కలిగిన ఆహారం గురించి తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. గృహ సందర్శన చేసి గర్భిణులు తీసుకోవలసిన పోషకాహారం గురించి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్‌వైజర్ ఎం నాగమల్లేశ్వరి, ఏఎన్‌ఎం ప్రియాంక, మహిళా పోలీస్ హేమ, ఆశా వర్కర్స్, అంగన్వాడీ కారకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

జయహో బిసి సమావేశం

ప్రజాశక్తి-వేటపాలెం: తెలుగుదేశం పార్టీ రామన్నపేట పంచాయతీలో దంతం వారి కళ్యాణ మండపంలో జయహో బీసీ సమావేశం క్లస్టర్ 10 యూనిట్స్, బూత్ ఇన్‌ఛార్జులు, కుటుంబ సాధికారులు, కుల సాధికారుల శిక్షణా సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య మాట్లాడారు. బొగ్గుల పార్థసారథి, నాసిక వీరభద్రయ్య, షేక్ సుభాని, కౌతరపు జనార్ధనరావు, గుత్తి వీరప్రసాదరావు, చింతా రామకృష్ణారావు, ఉమ్మిటి శంకర్రావు, పింజల రేణుకేశ్వరరావు, చైతన్యకుమార్ పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రేపల్లె



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట ప్రధాన కార్యదర్శి కె ఉమమహేశ్వరరావు అన్నారు. బుధవారం రేపల్లె సీఐటీయూ కార్యాలయంలో రేపల్లె మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి ప్రభాకరరావు అధ్యక్షత వహించగా, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట ప్రధాన కార్యదర్శి కె ఉమమహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు అనేక సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన వేతనాలు అమలు చేయకపోవటం వల్ల నష్టపోతున్నారని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులను స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కేటగిరిలుగా రూ.24,000 వేతనం చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని అన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు, పార్కుల్లో పనిచేసే వాళ్ళకి, విద్యుత్తు, మంచినీళ్ళ విభాగంలో పనిచేస్తున్న స్కిల్డ్ వర్కర్లు అందరికీ కూడా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని రాష్ట్రంలో కొన్నిచోట్ల ఒత్తిడి చేయటం వల్ల నిరంతరం భయాందోళనలో వర్కర్స్ ఉంటున్నారన్నారు. కాబట్టి అర్హులైన అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో రేపల్లె ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సి హెచ్ మణిలాల్, అధ్యక్షుడు డి ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి ఎన్ రవిబాబు, కోశాధికారి కె రాఘవేంద్రరావు ఇతర వర్కర్లు బి యువరాజు, వి శ్రీనివాసరావు, ఏ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా: బలరాం

ప్రజాశక్తి-చీరాల

ప్రజల సమస్యల పరిష్కరిస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతానని తాజా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో జరిగిన పలు అభివృద్ధి పనులను ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబుతో కలిసి సుడిగాలి పర్యటన చేస్తూ ప్రారంభోత్సవాలు చేశారు. మునిసిపాలిటీ పరిధిలో మసీదు సెంటర్‌లో 90 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, శ్లాబు కల్వర్టు, మురుగునీటి కాలువలు, అభివృద్ధి పరచిన సిమెంట్ రోడ్డు విస్తరణ పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించారు. అదేవిధంగా కొత్తపేట పంచాయతీలో 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కుందేరు దగ్గర పార్కు ప్రారంభోత్సవం, 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం ప్రారంభోత్సవం, 20 లక్షల రూపాయలతో ఆధునికరించిన జిల్లా ప్రజా పరిషత్ అతిథి గృహం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భవనం ప్రారంభోత్సవం మరియు కొత్తపేట పంచాయతీ 11 కోట్ల 99 లక్షల రూపాయలతో ఈ ఐదు సంవసంవత్సరాల నుంచి జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. వాడరేవు రోడ్డులోని కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన పార్కును ప్రారంభించారు. రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయం భవనంపై రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, డాక్టర్ వరికూటి అమృతపాణి, డాక్టర్ బాబురావు, రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, మునిసిపల్ డిఈ ఐసయ్య, ఏఈ కట్టా రవి, పంచాయితీరాజ్ డిఈ శేషయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, ఎం కిరణ్ కుమార్, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాల కృష్ణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, బెంజిమన్, ఆవుల కొండలు, పొద ప్రసాద్, షేక్ హాలీ, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు, సచివాలయం సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో చిల్డ్రన్స్ పార్క్‌ను ప్రారంభిస్తున్న కరణం బలరాం, ఇన్‌ఛార్జి వెంకటేష్‌బాబు

సచివాలయ వ్యవస్థ ద్వారా

ప్రజల వద్దకే పాలన : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఏకైక సిఎం జగన్మోహన్‌రెడ్డేనని రాష్ట్ర పురపాలక మంత్రి వర్యులు, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని వెన్నూరు. చోడవరం, పెరిదేపి, నెన్నూరుపాడు, చినకండ్లగుంట, పెదకండ్లగుంట,అనకర్లపూడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ, హెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రాల భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గతంలో గ్రామాలల్లోని సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

స్త్రీశిశు సంక్షేమ సంఘం చైర్మన్, జడ్‌పిటిసి మారెడ్డి అరుణవెంకటాద్రిరెడ్డి, ఎంపిడిఒ నాగమణి, ఎఒ విజయకుమార్, వైసిపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, వైసిపి నాయకులు బొక్కిసం సుబ్బారావు, జి.మురళి తదితరులు పాల్గొన్నారు.

చేయూత చెక్కులు అందజేత

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. వైఎస్‌ఆర్ చేయూత 4వ విడత చెక్కులు లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండపి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో సుమారు రూ. 101 కోట్లు చేయూత పథం ద్వారా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకుడు డాకా పిచ్చిరెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్మన్, జడ్‌పిటిసి మారెడ్డి అరుణవెంకటాద్రిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, వైస్‌ఎంపిపి కోటరాజు, ఎంపిడిఒలు , ఎపిఎంలు వెలుగు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర మంత్రి నాగార్జున

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం బూదవాడ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం ప్రారంభించారు. బుదవాడ పంచాయతీ పరిధిలోని మర్రిచెట్లపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన సైడు కాలువలను ప్రారంభించారు. అనంతరం సచివాలయ భవనాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. అనంతరం మాజీ ఎంపిపి మేదరమెట్ల ఈశ్వరమ్మ శ్రీనివాసులు దంపతులు సమకూర్చిన దుస్తులను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లుకు మంత్రి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు,సర్పంచి జంద్రాజుపల్లి మరియమ్మ, గ్రామ కార్యదర్శి శంకర్, యాకోబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

కంభంరూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనపథకం కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఇఒ కార్యాలయం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు షేక్ అన్వర్, మధ్యాహ్న భోజన పథకం నాయకులు కేతువురా, మౌలాబి మస్తాన్ బి పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందజేస్తున్న దాతలు .

పరీక్ష సామగ్రి అందజేత

చీమకుర్తి : రాష్ట్ర వైసిపి నాయకులు, టిటిడి బోర్డు డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్ధులకు పరీక్షా సాౖమగి బుధవారం అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఎ.గిరిబాబు, కామాక్షి గ్రానైట్ మేనేజర్ శిద్దా శ్రీనివాసరావు విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిటిడి బోర్డు డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్ధులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వీరాస్వామి, ఉపాధ్యాయులు శిద్దా సుధీర్‌కుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం :మండల పరిధిలోని వీరభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి హెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంత్రునాయక్, ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ్ కుమార్, పాఠశాల సిబ్బంది చిన్ని, ఎస్ రాజరత్నం విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుడికి కందుల పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

తర్లుపాడు మండలం కందలపల్లె గ్రామంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన టిడిపి కార్యకర్త బ్రహ్మతేజ కుమార్ నాయుడును మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం పరామర్శించారు. మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బ్రహ్మతేజ్‌ను కందుల నారాయణరెడ్డి పరార్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. గొడవకు గల కారణాలు అడిగారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. బ్రహ్మతేజ్ ఆత్మహత్యకు వైసిపి నేతలే ముఖ్య కారణమన్నారు. పురుగుల



బ్రహ్మతేజ కుమార్‌ను పరామర్శిస్తున్న కందుల

మందు తాగేలా ఇబ్బంది కలిగించారన్నారు. ఆత్మహత్య చేసుకునేలా వ్యవహరించిన వైసిపి నేతలను వదిలేది లేదని హెచ్చరించారు. బాధితుడు బ్రహ్మతేజ్‌కు అన్ని విధాలుగా అండగా నిలబడతామన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , వైసిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి పటణంలోని 20వ వార్డులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్ రెడ్డి అనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు నాయకుడు కర్ణా భాస్కర్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్, నాయకులు రమణారెడ్డి, వెంకటరెడ్డి, సోము దుర్గారెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో బూచేపల్లి

సచివాలయ భవనం ప్రారంభం

తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామంలో నూతనం గా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా కేంద్రాన్ని డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు జయరామిరెడ్డి, గ్రామ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం వీరసేనారెడ్డి, మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, గొల్లపాటి మోషే, ఐవి, రెడ్డి, వైస్ ఎంపిపిలు వెంకటేశ్వర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : బాలినేని

ప్రజాశక్తి-కొత్తపట్నం

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. తొలుత తహశీల్దారు కార్యాలయం ఎదుట రూ.43 లక్షలతో నిర్మించి సచివాలయం-2 భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తపట్నంలో నాటూరు తిరుపతమ్మ జ్ఞాపకార్థం కొత్తపట్నం సహకార సంఘం అధ్యక్షుడు నాటూరు తిరుపతిరెడ్డి ఆరు లక్షల సొంత నిధులతో నిర్మించి బస్‌షెల్టర్‌ను బాలినేని ప్రారంభించారు. అనంతరం రంగాయ పాలెంలో అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్, ఆయుష్మాన్ భారత్ భవన నిర్మాణాలను ప్రారంభించారు. కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముస్లింల శ్మశాన వాటిక ప్రహరీని ప్రారంభించారు. అనంతరం పాదర్తి గ్రామంలో సర్వేనంబరు 1665/ఎలో 120 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. డ్వాక్రా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాదర్తి గ్రామం లో 4 వ విడత చేయూత పథకం ద్వారా 3006



చిన్నారి నిత్యతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని

మందికి రూ.5,63,62,500 చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, తహశీల్దారు హేమంత్ కుమార్, ఎంపిడిఒ ఫణి నాయక్,ఏరియా కో ఆర్డినేటర్ విజయమ్మ , ఎపిఎం రజియా సుల్తానా బేగం, మాజీ ఎంపిపిలు వాయిల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ రాఘవరావు, యువ నాయకులు తంబి కాంతారావు ,శివాజీ, బండి శ్రీను, సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో నగర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని..

ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డికి వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపం లోని దరి మడుగు గ్రామ పరిధిలోని ఆటోనగర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపిఐఐసి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డికి పలువురు విజ్ఞప్తి చేశారు. మోటార్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ గౌరవాధ్యక్షుడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షులు ఎంఆర్‌కె.బాషా, కార్యదర్శి వెన్నా శ్రీనివాసరెడ్డి, వలి తదితరులు జంకె వెంకటరెడ్డిని మార్కాపురంలోని ఆయన నివాసంలో బుధవారం కలిసి సమస్యను విన్నవించారు. ఆటోనగర్ ఏర్పడి 9 సంవత్సరాలు దాటినా నేటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి వసతి, విద్యుత్ లైన్లు, ఆటోనగర్ ప్లాట్లకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆటోనగర్ కార్మికులకు నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు.



జంకెకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని కుంట గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఎఒ కె.బుజ్జిబాయి బుధవారం తనిఖీ చేశారు. రాఘవేంద్ర ఫెర్టిలైజర్స్‌లో స్టాక్ బోర్డును పరిశీలించారు. అనంతరం స్టాక్ బోర్డులో నమోదు చేసిన విధంగా దుకాణంలో స్టాక్ ఉందా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు కొన్న రైతులకు తప్పని సరిగా రసీదులు ఇవ్వాలని దుకాణ యజమానికి సూచించారు.

గ్రామాల్లో 'కందుల' పర్యటన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండల పరిధిలోని మునగపాడు, బసవపురం, వెలిగండ్ల, కొనకనమిట్ల బెజదవాకం గ్రామాలలో పర్యటించారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం అందరూ సైనికుల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబూరావు, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహం, అంకాల రోశయ్య, శ్రీశైలం డేవిడ్, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి దేవిరెడ్డి శ్రీనివాసలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని సోమరాజుపల్లి గ్రామంలో ఓటర్లకు ఇవిఎంల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ ఆధ్వర్యంలో తహశీల్దారు భవాని శంకర్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పిసిపల్లి : ఇవిఎంలపై ఓటర్లకు ఎన్నికల సెక్టార్ అధికారి బి.రామక్రిష్ణారెడ్డి అవగాహన కల్పించారు. పిసిపల్లి, తలకొండపాడు, వెంగళాలయపల్లి, వేపగుంపల్లి, పెదఒరిమడుగుల గ్రామాల్లో ఓటర్లుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది జె.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : ఇవిఎంల వినియోగంపై ఓటర్లకు ఎలక్షన్ సెక్టార్ అధికారులు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని రాజుపాలెం, త్రిపురాంతకంలోని పాత రామాలయం, అంబేద్కర్ కాలనీల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, మండల పరిషత్ ఎఒ వర ప్రసాద్, విఆర్ఒ ఖాశిం, రమ్యకష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : ఇవిఎంల వినియోగంపై ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ ఆఫీసర్లు హరికష్ణ, రామకష్ణ, కోయిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్బీ బుజ్జి తెలిపారు. మండలంలోని కోవిలంపాడు, సిఎస్‌పురం, వెంగనగుంట, పెద్దగోగులపల్లి గ్రామాలలో బుధవారం ఇవిఎంల వినియోగంపై అవగాహన నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రూట్ ఆఫీసర్ ఏడుకొండలు, విఆర్ఒ మనోజ్, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ షేక్ రేష్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40, 7వ తరగతిలో 29, 8వ తరగతిలో 13, 9వ తరగతిలో 3, జూనియర్ ఇంటర్‌లో 40, సీనియర్ ఇంటర్‌లో 22 సీట్లు ఉన్నట్లు చెప్పారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఏప్రిల్ 11 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 7981882238 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నాడు సర్పంచి.. నేడు మంత్రి..

ఒకే భవనానికి రెండుసార్లు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి, వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి మంత్రిని తిమ్మిరి బమ్మెర చేశారు. సచివాలయ భవన ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రారంభోత్సవం పేరుతో అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రి ని బూరిడి కొట్టించాడు. గత రెండునెల క్రితం ఇదే సచివాలయ, రైతు భరోసా కేంద్రం హెల్త్ క్లినిక్ సెంటర్లను సర్పంచి జెట్టి విజయలక్ష్మి, అపుఉపడు వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి ప్రారంభించారు. అదే సచివాలయ, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలను మంగళవారం రాత్రి రాష్ట్ర పురపాలక పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేత ప్రారంభోత్సవం చేశారు. ఈ విషయం స్థానికులు గుసగుసలాడారు. వైసిపి మండల



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి (ఫైల్)



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, సర్పంచి జెట్టి విజయలక్ష్మి గ్రూపుల మధ్య పచ్చ గడ్డి వేస్తేభగ్గుమంటుంది. అందరినీ కలుపుకో పోవాల్సిన వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి తన సొంత గ్రామంలోని సర్పంచి ఇంటికి మంత్రి పోతే తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడపై పెద్దఎత్తున చర్చ సాగింది. మంత్రి వస్తారని సర్పంచి జెట్టి విజయలక్ష్మి ఇంటి వద్ద జనం భారీగా చేరారు. మంత్రి పర్యటన సందర్భంగా ఏమైనా అపసతులు జరుగుతాయేమోనని పోలీసులు కూడా గ్రామంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎలాంటి ఘటనలు జరగ పోవడంతో ఉపిరి పీల్చుకున్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : దద్దాల

ప్రజాశక్తి-వెలిగండ్ల

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లతో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చే వారథులు వాలంటరీర్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపిపి రామన లక్ష్మీ తిరుపతమ్మ, మాజీ జడ్‌పిటిసి తిరుపతిరెడ్డి, సర్పంచి తాతపూడి సురేష్, నాయకులు వెంకటరత్నం, నాగూర్‌యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్

వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ అంకిరెడ్డి, దేవసహాయం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఎంపిపి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సర్పంచులు బొట్ల చిరంజీవి, షేక్.ఖాదర్బీ బుజ్జి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూత చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైఎస్ఆర్ చేయూత చెక్కులను లబ్ధిదారులకు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం పంపిణీ చేశారు. మొత్తం 12027 మందికి రూ. 78,43,12,500 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూత ద్వారా మహిళలు స్వశక్తిపై ఎదిగేందుకు సుస్థిరమైన జీవనోపాధి పొందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, పెద్ద గురవయ్య, జడ్‌పిటిసి విజయభాస్కర్, ఏరువ చలమారెడ్డి, మాకం జాన్‌పాల్, జడ్‌పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్



చెక్కులు అందజేస్తున్న చంద్రశేఖర్

షాబీర్‌బాషా, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి పాల్గొన్నారు.

జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక విశ్వనాథపురంలోని డాక్టర్ ఇమాం సాహెబ్ వీధిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపును జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వైఎం. ప్రసాద రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి



దుకాణాన్ని ప్రారంభిస్తున్న ప్రసాద్‌రెడ్డి

పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాదరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, ఆనికాళ్ళ రాజారెడ్డి, సొసైటీ డైరెక్టర్ మల్లాపురం నరసింహులు, సహకార బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్లు నిర్మాణం

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక టైలర్స్ కాలనీలోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ విషయం గురించి వైసిపి పట్టణ మాజీ అధ్యక్షుడు షేక్ రబ్బానీ బాషా గిద్దలూరు ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అన్నా వెంకట రాంబాబు టైలర్స్ కాలనీలో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో షేక్ రబ్బాని బాషా దగ్గరుండి టైలర్స్ కాలనీలో గ్రావెల్ రోడ్లు నిర్మిస్తున్నారు. పంచాయతీ ఎఇ భూపాల్ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.

వాటర్ ప్లాంట్లలో పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి

వాటర్ ప్లాంట్ల యజమానులు ట్రేడ్ లైసెన్స్, ఐఎస్ఐ మార్క్ తప్పనిసరిగా తీసుకోవాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పొదిలిలోని రాఘవేంద్ర, రావూరి వాటర్ ప్లాంట్లను బుధవారం తనిఖీ చేశారు. వాటికి ఐస్ఐఎ మార్కులేనట్లు గుర్తించారు. వాటర్ బబుల్స్ క్లినింగ్ సరిగా లేదని దానివల్ల ప్రజలు రోగాల బారినపడతారని హెచ్చరించారు. సాధ్యమైనంత త్వరగా ట్రేడ్ లైసెన్స్ పొందాలన్నారు. పొదిలిలో 12 వాటర్ ప్లాంట్లు ఉంటే ఒక్క దానికి కుడా ఐస్ఐఎ మార్కు లేకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వాటర్ ప్లాంట్లు నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాగునీటికి ఇక్కట్లు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని తంగేడుమల్లి గ్రామం ఎస్సీ కాలనీవాసులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు ఆ కాలనీవాసులు సరిమల్ల రామారావు, సరిమళ్ల యోహాన్, వేల్పుల మార్కు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చవిటిపాలెం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకు నీరే దిక్కుయిందన్నారు. ఆ నీటిలో ఫ్లోరిన్ అధిక శాతం ఉండడంతో కాళ్లు చేతులు వంకరులు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ సమీపంలో ఉన్న ఒగేరు వాగు నుంచి ఎస్సీ కాలనీకి పైపులైనుకు జిల్లా పరిషత్ నిధులు రూ.25 లక్షలు నెల రోజుల క్రితం మంజూరయినా, గ్రామ సర్పంచి రంగనాథబాబు గ్రామ పంచాయతీ తీర్మానం ఇవ్వడం లేదన్నారు.

తెలుగుజాతిని జాగృతం చేసిన 'రాయప్రోలు'

ప్రజాశక్తి-బాపట్ల



రాయప్రోలు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తెలుగు జాతిని జాగృతం ఆంధ్రోద్యమ స్ఫూర్తిని రగిల్చిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. బుధవారం రాయప్రోలు సుబ్బారావు 132వ జయంతి సందర్భంగా పురపాలక ఉన్నత పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిబాబు మాట్లాడుతూ రాయప్రోలు కవిత్వంలో ఆంధ్రాభిమానం వెల్లువలా ప్రవహిస్తోంది. ప్రజలలో జాతీయ భావ జాగృతిని కలిగించిన వారిలో రాయప్రోలు అగ్ర గణ్యులన్నారు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ ఎలుగెత్తి చాటారు. ఆంధ్రుల గత వైభవం ప్రధానంగా ఆయన రచనలు సాగించారు. తెలుగు తల్లి అనే భావనకు జీవం పోసి, బాపట్లను తెలుగు తల్లి పుట్టినిల్లుగా మార్చారు. తెలుగు భాషామ తల్లి కంఠంలో మల్లెపూదండ వేశారు. ఆ విధంగా ఆయన తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు. రాయప్రోలు సుబ్బారావు బాపట్ల వాసి కావడం, బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేయడం బాపట్ల వాసులకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం వి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సాంబశివరావు, నారాయణ, శ్రీనివాస్, మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.233

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి బుధవారం మద్దులూరు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 790 పొగాకు బేళ్లను తీసుకొచ్చారు. వాటిలో 730 బేళ్లు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 60 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.233 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.229.51 పలికింది. వేలంలో 21 కంపెనీలు పాల్గొన్నాయి.



ప్రారంభిస్తున్న కరణం బలరాం

అమ్మ కంటి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-చీరాల

చీరాల పట్టణంలోని మసీదు సెంటర్‌లో అమ్మ మల్టీ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి డాక్టర్ వరికూటి అమృతపాణి అధ్యక్షతన బుధవారం హాస్పటల్‌లో నూతనంగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ క్యాబిన్‌ను చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృతపాణి మాట్లాడారు. హాస్పిటల్ పెట్టినప్పటి నుంచి పేద ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో ఫ్రీగా కొన్ని వేల ఆపరేషన్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, డాక్టర్ బాబురావు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ మల్లెల లలిత రాజశేఖర్, శిఖ సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, సల్లూరి అనిల్, బత్తుల అనిల్, కంప అనిల్, కల్వకూరి యానాదిరావ్, షేక్ కబీర్, చిలుకోటి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్, వాసిమల్ల బ్రదర్స్, అనిల్, జంగా ప్రేమ్ కుమార్, తలకాయల సుదీర్, గోసాల అశోక్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహించాలి: టీడీపీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోబుధవారం క్లస్టర్ స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిసి నాయకులు అడకా స్వాములు మాట్లాడుతూ బీసీలకు 50 సంవత్సరాలకు పెన్షన్ 4,000 రూపాయలు, చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్, స్థానిక సంస్థలలో బీసీలకు 24 పర్సెంట్ నుంచి 34 శాతం పెంపుదల, బీసీ పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్, బిసి సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా దామాషా ప్రకారం ఇవ్వడం తదితర అంశాల గురించి ప్రతి ఇల్లూ తిరిగి బీసీలకు వివరించాలని కోరారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రావి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్, బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-వేటపాలెం

మండలంలోని వేటపాలెం గ్రామంలో కృషి సఖి ఐదు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం మూడో రోజు కార్యక్రమం జరిగింది. ఏపీ సిఎంఎఫ్ చీరాల డివిజన్ స్థాయి సిబ్బంది, కొత్తగా ఎన్నికైన చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాల సిబ్బంది మొత్తం 9 మంది వివోఏలకు పి వెంకట్ కూరగాయల పొలంలో ఏ గ్రేట్ మోడల్ ఏటీఎం మోడల్ చూపించారు. మండల వ్యవసాయ అధికారి కాశీవిశ్వనాథ్, మండల ఏపీఎం శ్రీనివాసరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలవరంలో ఆనందబాబు పర్యటన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో బుధవారం వేమూరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మాజీమంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కర్ర ప్రసాదరావు(75) అనా రోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి ఆనందబాబు నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొడాలి వెంకట సత్యనారాయణ ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఆయన సంస్మరణ సభలో ఆనందబాబు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు. అదేవిధంగా ఏడే నాగేశ్వరరావు కుమారుడు శ్రీనివాసరావు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుం బానికి ధైర్యాన్ని అందజేశారు. విజయ గ్రామానికి చెందిన సమ్మెట చెన్నయ్య భార్య కష్టవేణి ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అంతేకాక మరో తెలుగు దేశం పార్టీ నాయకులు సొంటి గోపి కుమారుడు దిలీప్(18) మృతి చెందగా ఆయన కుటుంబాలను కూడా ఆనందబాబు పరామర్శించి ఓదార్పు అందించారు. ఈనిగంట టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాదు, వామనపల్లి కోటేశ్వరరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, జగ్గారపు పాపారావు, తదితరులు ఉన్నారు.

తేళ్ల పాపయ్యకు నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరు గ్రామ వైసిపి నాయకులు తేళ్ల వీరభద్రయ్య తండ్రి తేళ్ల పాపయ్య దశదినకర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు హాజరై పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున, వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, జడ్పిటిసి దుంపా రమణమ్మ, జేసిఎస్ కన్వీనర్ దుంపా యలమందారెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ, గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి శంకర్రావు, సొసైటీ ఛైర్‌పర్సన్ షేక్ అల్లీసాహెబ్ పాల్గొన్నారు.

ఓటు విలువను గుర్తించండి

ప్రజాశక్తి-బాపట్ల

ఓటు విలువను గుర్తించి భారత రాజ్యాంగ లక్ష్యాల పరిరక్షణకు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు పిసి సాయిబాబు అన్నారు. బుధవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోంలో జరి గిన ప్రజాస్వామ్యం ఎన్నికలు ఓటరు చైతన్యం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. కార్యదర్శి కోట వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బండికళ్ల బాబురావు, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరు గ్రామంలో తానిపర్తి పిచ్చిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు తానిపర్తి శేషిరెడ్డి మనుమలు తానిపర్తి రాజశేఖర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి గ్రామంలోని హైస్కూలు, మూడు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశారు. గ్రామంలోని 5 అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తానిపర్తి శేషిరెడ్డి, తానిపర్తి రాజశేఖర్‌రెడ్డి, తానిపర్తి నిరంజన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పక్షాలకు చిత్తశుద్ధి ఏదీ?

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

ప్రజాశక్తి-బాపట్ల

బీసీల అభ్యున్నతిపై రాజకీయ పక్షాలకు చిత్తశుద్ధి లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలు రాజకీయ హీనులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 54 శాతం ఉన్న బీసీల సీట్ల కేటాయింపుపై చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావటానికి బీసీలకు కల్లబొల్లి మాటలు చెప్పి కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. అధికారంలో రావడానికి బీసీల అభ్యున్నతికి ప్రత్యేక చట్టాలను, నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్న మాటలు అధికారం వచ్చాక నీటి మీద రాతలుగా మారుతున్నాయన్నారు. ఇంకెన్నాళ్లు మభ్యపెట్టి బీసీలను మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. బీసీలకు సీట్ల కేటాయింపులో సముచిత స్థానం ఇవ్వని పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ మాట్లాడుతూ బీసీ నేతల రాజకీయ ఎదుగుదలకు ఏ పార్టీ అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబో యిన తాతయ్య, జిల్లా న్యాయ సలహాదారుడు నటరాజన్, కార్యదర్శులు రవికుమార్ పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా 'చేయూత'

వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-వేమూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో చేయూత పథకం మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తుందని వేమూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. వేమూరు మార్కెట్ యార్డులో బుధవారం చేయూత పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్‌బాబు మాట్లాడుతూ ఏడాది ముఖ్యమంత్రి విడుదల చేసిన చేయూత పథకం నిధులు వేమూరి నియోజకవర్గానికి సుమారు 102 కోట్ల 56 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. ఇప్పటివరకు మహిళలకు ఈ పథకం ద్వారా నాలుగు విడతలుగా విడుదల చేసిన సొమ్ము మొత్తం రూ.75 వేలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబు సతీమణి లక్ష్మి, వేమూరు, భట్టిప్రోలు మండలాల జడ్పీటీసీలు గాజుల హేమలత, తిరువీధుల ఉదయ భాస్కరి, భట్టిప్రోలు ఎంపీపీ డివి లలిత కుమారి, వేమూరు ఎంపీపీ యెల్లమాటి మోహన్, వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, నాయకులు బుల్లిమంత ఏడుకొండలు, వేమూరు పిఎసిఎస్ చైర్‌పర్సన్ గాజుల భాను ప్రకాష్, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తృణధాన్యాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-పర్చూరు

తృణ ధాన్యాలపై తల్లులు అవగాహన పెంచుకోవాలని సిడిపిఒ జి సుభద్ర అన్నారు. పర్చూరు అన్నం బొట్లవారిపాలెం మండలంలోని కేంద్రాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తృణధాన్యాలతో చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సూపర్‌వైజర్లు అన్నపూర్ణ దీప ఏఎన్ఎంలు మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెర్చ్ సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై శిక్షణ

ప్రజాశక్తి-వేటపాలెం

ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్చ్ సంస్థ ఆధ్వర్యంలో వేటపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణపై సచివాలయం సిబ్బందికి మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు వ్యర్థాలను తడి, పొడి ప్రమాదకర వ్యర్థాలుగా విభజన చేసేందుకు అవగాహన కలిగి ఉండాలని, ఎస్‌డబ్ల్యూపిసిలు నిర్వహణ, వ్యర్థాల సేకరణ, క్లాప్ మిత్రలకు జీతాలు వినియోగ రుసుము మొదలగు విషయాల్లో గ్రామ పారిశుధ్య సంఘం, సచివాలయం సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. సెర్చ్ సంస్థ ఏపిసి నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సెర్చ్ సంస్థ సిఒ అరుణ్, వేటపాలెం మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన బొల్లా జక్రయ్యకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరయిన రూ.2,20,000 చెక్కును వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి యడం బాలాజీ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కొండయ్య వర్సెస్ 'తిరువీధుల'

- తెలుగుదేశం పార్టీలో గ్రూపుల వివాదం
- చరవాణి ద్వారా పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు

ప్రజాశక్తి-వేటపాలెం

చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆశావాహులు ఎంఎం.కొండయ్య, తిరువీధుల శ్రీనివాసరావులు వాగ్వివాదానికి దిగారు. 'ఇక్కడ నీకేం పని' అంటే 'నీకేం పని' అంటూ ఒకరికొకరు గొడవ పడ్డారు. ఈ ఘటన బుధవారం చీరాల నియోజకవర్గంలో టిడిపి శ్రేణుల్లో జోరుగా చర్చ నడిచింది. గత 15 రోజుల నుండి మంగళగిరికి చెందిన తిరువీధుల శ్రీనివాసరావు తనకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయిస్తుందని తనకు మద్దతు తెలపాలని చీరాల నియోజకవర్గంలోని గ్రామగ్రామాన సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రాత్రి ఈపురుపాలెం గ్రామంలో పర్యటిస్తూ ఉండగా తమ గ్రామంలో పర్యటించాలంటే చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎంఎం.కొండయ్యను వెంటబెట్టుకొని రావాలని స్థానికులు ఆగ్రహించారు. ఇన్‌ఛార్జి కొండయ్యకు తెలియకుండా నియోజకవర్గంలో పర్యటనలు చేయటం పట్ల కొండయ్య అనుచరులు తిరువీధుల శ్రీనివాసరావుని గట్టిగా నిలదీశారు. కొండయ్య మద్దతుతోనే పర్యటిస్తున్నట్లు శ్రీనివాసరావు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సమ్మతించని కొండయ్య అనుచరులు మాత్రం నేరుగా ఎంఎం.కొండయ్యకు ఫోన్ చేసి ఘటన వివరాలను తెలియజేశారు. కొండయ్య ఫోన్‌లోనే 'నీకేం పని ఇక్కడ.. ఎవరు నువ్వు..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'నేను అక్కడకు వస్తున్నా.. నువ్వు అక్కడే ఉండు' అంటూ హుటాహుటిన ఘటనాస్థలానికి విచ్చేశారు. అక్కడ నుండే తిరువీధుల శ్రీనివాసరావు, ఎంఎం.కొండయ్యలు పార్టీ అధిష్టానానికి ఫోన్లు చేసి వివరించే ప్రయత్నాలు చేశారు. అధిష్టానం అక్షింతలతో ఎవరికి వాళ్లు అక్కడ నుండి మొఖం చాటేశారు. బుధవారం ఉదయం మాత్రం శ్రీనివాసరావుకు విజయవాడ టిడిపి కార్యాలయం నుండి కబురు రావడంతో వెళ్లిపోయారు. ఎంఎం.కొండయ్య మాత్రం ఈ నెల 17న చిలకలూరిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లి పాల్గొనటం విశేషం.

కొనసాగిన విజిలెన్స్ తనిఖీలు

- గ్రానైట్ పరిశ్రమల గేట్లకు తాళాలు..
- ఫొటోలు తీసుకొని వెనుదిరిగిన అధికారులు
- గురిజేపల్లిలో రోడ్డుకు అడ్డంగా రాళ్లు ఉండటంతో పోలీసుల సహకారం కోరిన వైనం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు మండలంలోని గ్రానైట్ పరిశ్రమలపై విజిలెన్స్ మైనింగ్ అధికారుల దాడులు బుధవారం కూడా కొనసాగాయి. ప్రధానంగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమీప బంధువైన కామేపల్లి లక్ష్మీప్రసాద్ నిర్వహిస్తున్న వివిధ గ్రానైట్ పరిశ్రమలపై మాత్రమే అధికారులు మంగళవారం తనిఖీలు చేయడంపై అధికారులను లక్ష్మీప్రసాద్ మీడియా సమక్షంలో నిలదీయడంతో అక్కడినుంచి మైనింగ్ అధికారులు వెళ్లిపోయారు. తిరిగి బుధవారం సంతమాగులూరు మండలం గురిజేపల్లిలో ఉన్న కామేపల్లి గ్రానైట్ పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించడానికి విజిలెన్స్ అధికారులు సిబ్బందితో వెళ్తుండగా కొంతమంది రోడ్డుకి అడ్డంగా రాళ్లు వేసి ఉండటంతో చేసేదిలేక విజిలెన్స్ మైనింగ్ అధికారులు తిరిగి.. మార్టూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తమ విధులకు కొంతమంది ఆటంకం కలిగిస్తున్నారని తమకు పోలీసు ప్రొటెక్షన్ కావాలని కోరడంతో సీఐ రాజశేఖర్‌రెడ్డి అధికారులకు కొంతమంది పోలీసులను కేటాయించారు. మరలా బల్లికురవ మండలంలో ఉన్న కామేపల్లి లక్ష్మీప్రసాద్‌కు చెందిన గ్రానైట్ పరిశ్రమలకు తనిఖీలకు వెళ్లిన అధికారులు అక్కడ గేట్కు తాళాలు వేసి ఉండటంతో ఫొటోలు తీసుకొని చిలకలూరిపేట వైపు వెళ్లిపోయారు. గ్రానైట్ పరిశ్రమలపై దాడులు చేస్తుండటంతో పరిశ్రమల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి

గ్రానైట్ పరిశ్రమలపై ప్రభుత్వ నిరంకుశ ధోరణితో విసిగిపోయిన గ్రానైట్ యజమానులు పరిశ్రమలను నిరవధికంగా మూసివేశారు. ఈ నేపథ్యంలో మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి సురేష్ ఆధ్వర్యంలో పరిశ్రమల యజమానులు పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి యడం బాలాజీతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డికి గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, మైనింగ్ రాయల్టీ రూ.27,000 ఉండగా దానిని ఒక్కొక్క బ్లేడ్‌కు శ్లాబ్ సిస్టంలో రూ.22,000కు తగ్గించాలని, గ్రానైట్ పరిశ్రమలపై విజిలెన్స్ అధికారుల దాడులను నిలిపివేయాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ప్రధాన కార్యదర్శి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. అయినా.. యథావిధిగా రెండోరోజు కూడా మార్టూరు, బల్లికురవ, వేమవరం, సంతమాగులూరు, ప్రాంతాల్లో మైనింగ్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండటంపై గ్రానైట్ యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రంజిత్ భాషా పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గుర్తింపు కల్గిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. ఇప్పటివరకు వివిధ రకాల ఫారంలు 4,700 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ కు రాలేని 85 సంవత్సరాలు పైబడిన వద్దులకు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ అవకాశం ఉందని, అయితే నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అవకాశం ఉన్నంతమేరకు పోలింగ్ స్టేషన్ కు హాజరై ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వృద్ధులను, దివ్యాంగులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి మాల్యాద్రి, టిడిపి నుండి షేక్ మహమ్మద్ గౌస్ భాషా, బిజెపి నుండి రామకష్ణ, కాంగ్రెస్ పార్టీ నుండి రవి, బిఎస్‌పి నుండి కోటేశ్వరరావు, సిపియం నుండి కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నల్లమల్లి బాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


బాలును పార్టీకి ఆహ్వానిస్తున్న జనార్ధన్

ఒంగోలు నగరానికి చెందిన వైసిపి ఆర్యవైశ్య నాయకులు నల్లమల్లి బాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు నల్లమల్లి బాలుకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు సుమారు 150 మంది అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని దామచర్ల జనార్ధనరావు కోరారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, మిరియాల కృష్ణమూర్తి, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి-కనిగిరి


ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు

గీతాంజలి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పులి శాంతి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాత రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీతాంజలి మృతికి సానుభూతిని తెలియజేస్తూ వైసిపి మహిళా విభాగం కనిగిరి పట్టణంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, వైసిపి నాయకులు తమ్మినేని శ్రీరామ్ రెడ్డి , డాక్టర్ నాయబ్ రసూల్, మన్సూర్, మహిళా కౌన్సిలర్లు షేక్ జాస్మిన్, దేవకి సత్యవతి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద జిల్లా లోని 193 మంది లబ్ధిదారులకు ఒక కోటి 56 లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ తెలిపారు.బుధవారం భారత ప్రధాని మోడీ ప్రధానమంత్రి సూరజ్ పోర్టల్‌ను న్యూఢిల్లీ నుండి ఆవిష్కరించగా, బాపట్ల కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, ఇతర అధికారులతో కలిసి వర్చువల్‌గా పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబకు జిల్లా పోలీసులు ఘన నివాళులు అర్పించారు. మొల్లమాంబ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, పోలీస్ అధికారులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిపిఒ ఏఒ యం.సులోచన, ఆర్ఐలు సీతారామరెడ్డి, ఎస్.రమేష్‌కృష్ణ, ఎస్.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా: కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి. విఠలేశ్వర్ పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ పాల్గొన్నారు.


రమేష్‌బాబును అభినందిస్తున్న దృశ్యం

వెటర్నరీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా రమేష్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పశు సంవర్ధక శాఖ ఆవరణలో ఉత్కంఠ భరితంగా జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ నాన్-గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఫెడరేషన్ మూడు సంఘాల అనుబంధం (విఎల్ఎస్ఏ, జెవిఒ, ఎల్ఎల్ఒ) ఎన్నికలలో ప్రకాశం జిల్లా ఛైర్మన్‌గా తన్నీరు వి. రమేష్ బాబు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ నాన్- గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఫెడరేషన్-అమరావతి ఛైర్మన్ సేవా నాయక్, సెక్రటరీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో మూడు సంఘాల రాష్ట్ర ఎన్నికల అధికారులు జి. రామకృష్ణ, బి.గోవిందరాజు, యస్. రాఘవరావు సమక్షంలో నిర్వహించారు. మూడు సంఘాల సభ్యులు మొత్తం 170 మంది ఈ ఎన్నికలలో పాల్గొన్నారు.

ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్

ట్రయల్ రన్‌కు ముందస్తు చర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పరిధిలోని కొరిశపాడు మండలం, పిచికలగుడిపాడు వద్ద జాతీయ రహదారిపై ఐదు కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసిన రోడ్డుపై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ ఈ నెల 18న నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో బాపట్ల ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ జెపి యాదవ్, ఎస్పీ వకుల్‌జిందాల్, జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విషయమై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో మాట్లాడి, తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విషయంలో భాగస్వామ్యయ్యే శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆయా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు జిల్లా పంచాయతీ అధికారి చేపట్టాలన్నారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా మొబైల్ టాయ్‌లెట్లను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. బాపట్ల ఎయిర్ ఫోర్స్ అధికారులు కోరినట్లుగా 400 మంది సౌకర్యంగా కూర్చునేవిధంగా విఐపి గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ వారు తమకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించాలన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాట్లు గురించి నేషనల్ హైవే, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎయిర్ ఫోర్స్ అధికారి విజయ్‌మీనన్, నేషనల్ హైవే ఆథారిటీ పీడీ విద్యాసాగర్, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


చెక్‌ను అందజేస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

పోలీస్ కుటుంబాలకు అండగా వుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఇటీవల మతి చెందిన ఎఎస్ఐ డి.మరియదాస్ సతీమణి ఎస్తేర్ రాణికి ఫ్లాగ్ ఫండ్ మరియు విడో ఫండ్ చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాధిత పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను గురించి, వారి పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. మనందరం ఒక పోలీసు కుటుంబమని, ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి ఎల్లవేళలా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామన్నారు. సిబ్బంది నిర్వహించిన విధులు, తీసుకొన్న చొరవ వెలకట్టలేనిదని తెలియజేశారు. కార్యక్రమంలో డీపీఓ బి సెక్షన్ సూపరింటెండెంట్ కె.రాధిక, ఇతర డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.